క్లుప్తంగా

ఆలయాల్లో అమావాస్య పూజలు

నారాయణపేట రూరల్: జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాలలో గురువారం అమావాస్య పూజలు వైభవంగా కొనసాగాయి. రాష్ట్రాల సరిహద్దులోని కాలబెలగుంది క్షేత్రంలో స్వామివారికి సుప్రభాతం, రుద్రాభిషేకం, బిల్వార్చన, హారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించి అన్నదానం చేపట్టారు. అదేవిధంగా మండలంలోని ఎక్లాస్‌పూర్ తిమ్మప్పస్వామి మందిరం, జిలాల్‌పూర్ కర్రెప్పస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలుచేసి అన్నదానం చేశారు.

ప్రభుత్వ పాఠశాల తనిఖీ

మరికల్: విద్యార్థుల స్థాయి తగ్గటుగా ఉపాధ్యాయుల బోధన ఉండాలని జిల్లా మానిటరింగ్ అధికారి విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లిగడ్డ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు ఆయా ఆ సబ్జెక్టులపై బోధించాలని సూచించారు. అలాగే విద్యార్థుల హాజరు కూడా పెంచాలని తెలిపారు.

సర్వేకోసం ఏర్పాట్లు



కోస్గి: ఈ నెల 6నుంచి చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేకు సంబంధించి ముందస్తుగా ఇళ్లను గుర్తించేందుకు చేపట్టిన ఇంటింటి గుర్తింపు సర్వేను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నాగరాజు పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో ప్రక్రియకు సంబంధించి 52 మందితో ఇంటింటిని గుర్తించి ప్రత్యేకంగా తయారు చేసిన స్టిక్కర్లను ఇంటింటికి వేస్తున్నారు. ముందుగా ఇళ్లను గుర్తించి సర్వే ప్రారంభించనున్నట్లు కమిషనర్ తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 16 వార్డుల్లో అధికారికంగా ఆరువేలు ఇళ్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆయా వార్డులో చేపట్టిన స్టిక్కరింగ్ ప్రక్రియను కమిషనర్ పర్యవేక్షించారు. ఇందులో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి



మాగనూర్: సీపీఎం రెండో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ కార్యవర్గ సభ్యులు పి. ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 3, 4వ తేదీలలో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే జిల్లా మహసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు భరత్‌కుమార్, వెంకటయ్య, సగరం ఆంజనేయులు, బాలు, నర్సింహులు, మహాదేవ్, సూర్యప్రకాష్, భాస్కర్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రైతుకు సన్మానం



కృష్ణా: మండలంలోని మురహర్‌దొడ్డి గ్రామానికి చెందిన రైతు బాబు సొంత నిధులతో టైరోడ్డు నుంచి గ్రామానికి వచ్చే ప్రధాన రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో ఆ గుంతలను మొరం వేయించి పూడ్చివేయించారు. దీంతో తమ కష్టాలు తీర్చిన రైతును గురువారం గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు రవి, తిమ్మప్ప, కొమ్మరి రంగప్ప, కల్వాల్ శ్రీను, డ్రైవర్ అంజప్ప, శ్రీను, పూజారి భీమప్ప, మహేందర్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

మాగనూర్: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మాగనూర్- కొత్తపల్లి ప్రధాన రహదారి సమీపంలోని ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ముళ్లపొదలు పెరిగి కనిపించకుండా ఉందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ముళ్లపొదలు తొలగించాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.





కోస్గిలో బాణాసంచా కాంతుల్లో చిన్నారులు, పెద్దలు



మరికల్‌లో...

భక్తిశ్రద్ధలతో దీపావళి సంబరాలు

సాక్షి, నెట్‌వర్క్: మండల కేంద్రంలో, వివిధ గ్రామాల్లో గురువారం ప్రజలు దీపావళి పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈమేరకు.. పండుగ సందర్భంగా ప్రజలు నూతన వస్త్రాలు ధరించి నివాస గృహాలవద్ద అధిక సంఖ్యలో దీపాలను వెలిగించారు. వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

- నర్వ మండలంలోని అమావాస్యను పురస్కరించుకుని నర్వ శివాలయంలో భక్తులు పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు.
- మద్దూరు మండలంలో కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా పలు గ్రామాల్లో సత్యనారాయణ స్వామి వత్రాలు, గౌరమ్మ నోములు నోచారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
- మాగనూర్ మండలంలోని దీపావళిని పురస్కరించుకుని బైరంపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మేరకు.. ఉపాధ్యాయులు విద్యార్థులకు మన పండుగల విశిష్టత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నారాయణపేటలో దీపాలతో మహిళలు



మక్తల్‌లో..



దామరగిద్దలో..



మరికల్‌లో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



ధన్వాడలో..



మాగనూర్‌లో..

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



మాట్లాడుతున్న సీఎంఓ రాజేందర్‌కుమార్

మాగనూర్: వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సీఎంఓ రాజేందర్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని వడ్వాట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఎన్ఏఎస్ మాక్-1, మాక్-2 పరీక్షలలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి మాక్-3 ఎన్ఏఎస్ పరీక్షలను సంసిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం గురురాజారావు, ఉపాధ్యాయులు ు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లపై అవగాహన



మాట్లాడుతున్న పారా లీగల్ వలంటీర్ శారద

నారాయణపేట రూరల్: జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కొల్లంపల్లి గ్రామ రైతు వేదికలో పారాలీగల్ వలంటీర్ శారద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్, బాల కార్మికులు, ఉమెన్స్ హెల్ప్‌లైన్‌ల అంశంపై ఆమె మాట్లాడారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం, న్యాయపరమైన రక్షణ, సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త మార్గాల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు. డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ నేరానికి గురైనట్లయితే 1930కు కాల్ చేయాలన్నారు. అనంతరం గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం వివిధ అంశాలపై తెలియజేశారు. మరింత సమాచారంకోసం 15100 టోల్ ఫ్రీ నంబర్‌కుకాల్ చేసి, సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.



నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధన్వాడ: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు విండో అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఇందులో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి హాజరై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

గ్రంథాలయం తనిఖీ



మక్తల్: పట్టణంలో గ్రంథాలయాన్ని శుక్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ విజయకుమార్ ఆకస్మికంగా తణీఖీ చేశారు. ఈ మేరకు.. చుట్టుపక్కల భవనాన్ని పరిశీలించారు. భవనం లేకపోవడంతో ఇబ్బందులు ఉన్నాయని తెలియజేశారు. త్వరలో స్థలాన్ని ఏర్పాటుచేసి నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేష్‌బాబు, మల్లికార్జున్, భారతి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

నారాయణపేట రూరల్: టీడీపీ సభ్యత్వ నమోదును జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రారంభించారు. నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బహార్ పేట్ నీలకంఠస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు... కార్యక్రమంలో నాయకులు ఓంప్రకాష్ ముదిరాజ్ పెంటయ్య, భీమన్న, నర్సింహ, రాములు, శకుంతలమ్మ, శివప్ప, లక్ష్మన్, గోపాల్, తులసిదాస్, రాములు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ

సాక్షి, నెట్‌వర్క్: పట్టణంలోని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీపడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు.. ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులు, గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్‌కుమార్, ఆనంద్‌గౌడ్, కోళ్ల వెంకటేష్, రవికుమార్, చంద్రశేఖర్, అంజయ్య, గోవర్ధన్, కావలి తాయప్ప, రాజేందర్, గణేష్‌కుమార్, నర్సింహులు, రవి, గొల్లపల్లి నారాయణ పాల్గొన్నారు.

- మాగనూర్‌లోని స్థానిక ఆస్పత్రిలోని మండల నాయకులు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆనంద్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శివరాంరెడ్డి, వాకిటి శ్రీనివాసులు, పెద్దింటి రాజు, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
- ఊట్కూరులోని స్థానిక శ్రీరాంనగర్ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. బాల్‌రెడ్డి, మణెమ్మ, నారాయణరెడ్డి, సూర్యప్రకాష్ రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- ధన్వాడ మండలంలోని స్థానిక భవానిమాత ఆలయంలో ముదిరాజ్ సంఘం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్‌కట్ పంచిపెట్టారు. రాంచంద్రయ్య, నారాయణ, వెంకటయ్య, వెంకటేష్, రాములు బాల్‌రాజు, ఆంజనేయులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.
- నర్వ మండలంలోని పాథర్చేడ్ గ్రామంలోని ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ కురుమయ్య ప్రారంభించారు. మండల కాంగ్రెస్ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. చెన్నయ్యసాగర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శరణప్ప, వెంకటేష్, మహేష్, రవి, సంజీవరెడ్డి, హన్మంత్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో రక్తదానం శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి



మాగనూర్‌లో ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి



బీజేపీ కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు



మరికల్‌లో చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం బీజేపీ నాయకులు భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈమేరకు.. వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేశ సమైక్యతకు ప్రతి ఒక్కరూ కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. వారు మాట్లాడుతూ.. సరికొత్త సంస్కరణలు, దేశ అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు. అనంతరం దేశ సమైక్యతకు ప్రతి ఒక్కరు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రఘువీర్‌యాదవ్, రాము, గోపాల్, సైదప్ప, విజయ్, శేఖర్, ప్రకాష్, నర్సింగ్‌రావు, పాండు, హన్మంత్‌రావు పాల్గొన్నారు.

– తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్సీ కార్యాలయంలో గురువారం పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి ప్రతిజ్ఞ చేశారు. స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అని కొనియాడారు. కార్యక్రమంలో శేర్‌కృష్ణారెడ్డి, నర్సింహ, భాస్కర్‌రెడ్డి, కిశోర్ పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని పటేల్ రోడ్డు యువసేన ఆధ్వర్యంలో గురువారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవికిరణ్, సతీష్, ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, మొగులప్ప, ఎల్లప్ప, రవి, శేఖర్ పాల్గొన్నారు.

బాపూజీ ఆచరించిన విధానాలు పాటించాలి



మాట్లాడుతున్న విశ్రాంత జిల్లా విద్యాధికారి విజయ్‌కుమార్

మద్దూరు: విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి నిర్వహిస్తున్న సత్యశోధన యాత్ర శుక్రవారం మద్దూరుకు చేరింది. ఈ మేరకు.. కళాశాల, పాఠశాలల విద్యార్థులు ఈ యాత్రకు స్వాగతం పలికారు. ఈ మేరకు.. మండలంలోని కళాశాల, పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. గాంధీ జయంతి రోజునా సత్యశోధన యాత్ర అలంపూర్ జోగుళాంబ ఆలయం నుంచి పాదయాత్ర ప్రారంభించానని నేటికి 31రోజులు గడిచిందన్నారు. గాంధీజీ జీవిత కాలంలో 700పుస్తకాలు చదివారని, ఆయన సొంతంగా 30పైగా పుస్తకాలను, 35 వేలకు పైగా ఉత్తరాలను, హరిజన్, యంగ్ ఇండియా ప్రతికలను సంపాదకత్వం వహించారని గుర్తుచేశారు. ఆయన దాదాపు ఆయిదు వేలకు పైగా పుస్తకాలను సేకరించానని ఇప్పటికి సబర్‌మతి ఆశ్రమంలో భద్రంగా ఉన్నాయన్నారు. నేటితరం యువత, విద్యార్థులు పుస్తక పఠనంపై దృష్టిసారించాలని గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు రాములు, సవిత, సూర్యప్రకాష్, రఘు, వసంత, నాగేందర్, వనజ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

మరికల్: ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతురావు అన్నారు. మండలంలోని శుక్రవారం ఏర్పాటుచేసిన తపస్ సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏలను ప్రకటించకపోవడంతో ఉపాధ్యాయుల, ఉద్యోగులకు ఆర్థిక నష్టం జరిగిందన్నారు. జీఓ 317బాధితులకు న్యాయం చేయాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న జిల్లాస్థాయిలో దీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, నర్సింహ, సురేష్, శివశంకర్, బాబు, సికిందర్, నరేందర్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి



మరికల్‌లో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

మరికల్: భారతదేశ ఉక్కు మహిళగా పేరుగడించిన ఇందిరాగాంధీ సేవలు దేశం ఏప్పటికి మరచిపోదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీచేశారు. హరీష్, రామకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, ఆనంద్, రామకృష్ణారెడ్డి, రాములు, రఘు, రాజు, ఆంజనేయులు, సూర్యప్రకాష్, మొగులప్ప పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తం



ఆత్మకూర్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆత్మకూర్: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి, తహసీల్దార్ చాంద్‌పాష, ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ శ్రీరాంరెడ్డి అన్నారు. కలెక్టరు ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు మంగళవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు.

పరిసరాలను శుభ్రత అందరి బాధ్యత

పట్టణంలోని 7వ వార్డులో కౌన్సిలర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ శశిధర్ పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు.

సీనియర్ సిటిజన్స్‌కు సత్కారం

నారాయణపేట రూరల్: భావితరాలకు మార్గ దర్శకులు సీనియర్ సిటిజన్స్ అని సమాజంలో తల్లిదండ్రులతోపాటు పెద్దలకు ప్రేమను పంచి గౌరవించాలని డాక్టర్ సాయిబాబా, సింగిల్ విండో డైరెక్టర్ మల్లేష్ అన్నారు. వృద్ధుల దినోత్సవం సందర్భంగా గురువారం విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ వెంట్రాములు ఆధ్వర్యంలో బాలకేంద్రంలో రిటైర్డ్ ఎంఈఓ వెంకట్‌రెడ్డి, కొనంగేరి నారాయణ, కవి రామ్మోహన్‌రావు, బన్సీలాల్, అంబాజీరావు, చిన్నయ్య బుగ్గప్ప, వెంకట్రాములు, 10మంది సీనియర్ సిటిజన్స్‌ను పూలమాల శాలువ జ్ఞాపికతో సత్కరించారు. ఎస్పీ బాలు రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సంగ నర్సింహులు, వసంత్ కుమార్, దూస నర్సింహులు పాల్గొన్నారు

